# ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ ప్రెసిడెంటుతో ప్రధాని భేటీ

ఆగస్టు 24, 2023

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2023 ఆగస్టు 24న జొహాన్నెస్ బర్గ్ లో 15వ బ్రిక్స్ స మావేశం సందర్భంగా ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ ప్రెసిడెంటు గౌరవనీయులు డాక్టర్ సయ్యద్ ఇబ్రహీం రైసీతో భేటీ అయ్యారు.

వాణిజ్యం, పెట్టుబడులు, కనెక్టివిటీ, ఇంధనం, ఉగ్రవాద నిరోధం సహా వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేసే మార్గాలపై ఇరువురు నేతలు చర్చించారు. చాబహార్ ప్రాజెక్టుతో సహా మౌలిక సదుపాయాల సహకారాన్ని వేగవంతం చేయడానికి ఇరు పక్షాలు అంగీకరించాయి. ఆఫ్ఘనిస్తాన్ సహా ప్రాంతీయ పరిణామాలపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

3. బ్రిక్స్ కుటుంబంలో చేరినందుకు అధ్యక్షుడు రైసీని ప్రధాన మంత్రి అభినందించారు.

4. చంద్రయాన్ మిషన్ విజయవంతం కావడం పట్ల అధ్యక్షుడు రైసీ ప్రధాన మంత్రిని అభినందించారు మరియు ఇరాన్ బ్రిక్స్ సభ్యత్వానికి భారతదేశం మద్దతు ఇచ్చినందుకు ప్రధాన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

**జోహన్నెస్‌బర్గ్**
**ఆగస్టు 24, 2023**